
# నేడు కురుమిద్ద గ్రామంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటన

**యాచారం జనవరి30,ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని కురిమిద్ద గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేయడానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం పర్యటించనున్నారని ఎంపిడివో విజయలక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ...10 లక్షల బిసి కమ్యూనిటి హాల్,12 లక్షల స్మశాన వాటిక,5 లక్షల సిసి రోడ్డు,5లక్షల అండర్ డ్రైనేజీ ,5 లక్షల పల్లె ప్రకృతి వనం,70 లక్షల బిటి రోడ్డుకు సంబంధించిన పనులను ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు చేయనున్నారని ఈ కార్యక్రమానికి ఎంపిపి కొప్పు సుకన్య బాష,జడ్పిటిసి జంగమ్మ యాదయ్య,సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి,ఎంపిటిసి బందే రవికిరణ్ వార్డులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త


# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

**-హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాల పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి**


సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ తదితరులు

**కొడంగల్,జనవరి 30ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 5న కొడంగల్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి,జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి,నారాయణపేట్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,వికారాబాద్,నారాయణపేట్ జిల్లాల అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ,లింగ్యానాయక్, మయాంక్ మిట్టల్‌లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా కొడంగల్ పట్టణంలోని శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్దానం దర్శనం, హెలి పా ్యడ్,పార్కింగ్,రాఘవేంద్ర గార్డెన్‌లో ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా చేపట్టాల్సి న ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం స్దానిక శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర దేవాలయ ం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పర్యటనలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు ,డీఆర్డీ ఓ పీడీ కృష్ణన్,మున్సిపల్ చైర్ పర్సన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చేర్మేన్ ఉషారాణి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,రెవెన్యూ,పంచాయతీ,ఇతరాత్ర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.అనంతరం నియోజకవర్గంలోని కోస్గీ పట్టణ కేంద్రంలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.


అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

# వార్డులలో.. తిష్ట వేసిన సమస్యలు




**-నాలుగేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే**
**- ఆధిపత్య పోరుతోనే సరి**
**- అభివృద్ధిని పట్టించుకోని పాలకవర్గం**
**- వార్డుకు రూ. కోటి దేవుడెరుగు**
**- బిఆర్ఎస్ పార్టీలో మళ్లీ రగులుతున్న కుంపటి**
**- ఏకపక్షంగా ఎజెండాను రూపొందించారంటున్న వైస్ చైర్‌పర్సన్**
**- మున్సిపల్ సమావేశంపైనే అందరిదృష్టి**

**తాండూరు, జనవరి 30, ప్రభాతవార్త :**
"అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని" అన్నచందంగా తాండూరు మున్సిపల్ వ్యవహారం కొనసాగుతుంది. అభివృద్ధికి నిధులు పుష్కలంగా ఉన్నా వినియోగించుకోలేని దురదృష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సమస్యలు తిష్టవేశాయి. గత నాలుగేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మారింది. గతంలో అధికారంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నా స్వంత పార్టీలోని పాలకవర్గం మధ్య అదిపత్య పోరుతో అభివృద్ధికి నోచుకోలేదు. ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మున్సిపల్ పరిధిలో ఒక్కో వార్డుకు రూ. కోటి నిధులు ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు జీఓ చూపించి వివిద అభివృద్ధి పనులకు ఆగమేగాలపై శంకు స్థాపనలు చేశారు. అయితే, అభివృద్ధి పనులు శంకుస్థాపనలతోనే ముగిసిపోయాయి. వార్డుకు రూ. కోటి నిధులు దేవుడెరుగు అన్నట్లు పట్టణ ప్రజలు తీపికబురుతోనే సరిపెట్టుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి సుమారు రెండు నెలలు కావస్తుంది. గత పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా స్వంత పార్టీలోనే వర్గ పోరు కొనసాగింది. గత నాలుగేళ్లుగా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లు రెండు వర్గాలుగా ఏర్పడి పట్టణ అభివృద్ధిని ఆగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా బీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు సమిసిపోలేదు. నేడు జరగనున్న మున్సిపల్ సమావేశం ఎజెండా అంశాలపై ముందుగానే ఆ పార్టీ వైస్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు తప్పు పడుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న కౌన్సిల్ ఎజెండాను ఏకపక్షంగా రూపొందించారంటూ వైస్ చైర్‌పర్సన్ దీపా ఆ పార్టీ కౌన్సిలర్లతో కలిసి మంగళవారం మీడియాముందుకు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నివాసంలో ఆమె మట్లాడుతూ.. వైస్ చైర్‌పర్సన్, వివిద పార్టీల ఫ్లోర్‌లీడర్లతో చర్చించకుండా.. ప్రజా సమస్యలకు ప్రాధాన్యత లేకుండా ఎజెండాను రూపొందించారంటూ ఆరోపించారు. పట్టణంలోని పలు వార్డులలో మురుగు కాల్వలు, సిసి రోడ్లు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. గ్రీన్ బడ్జెట్ కింద అవసరం లేని నిధులను ఖర్చు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎజెండాలోని ప్రతి అంశం కాంట్రాక్టర్లకు, చైర్‌పర్సన్‌కు స్వలాభం కోసమే ఉందని ఆరోపించారు. ఎజెండా అంశాలను వెంటనే రద్దు చేసి కొత్త ఎజెండాను రూపొందించాలని డిమాండ్ చేశారు. అయితే, మున్సిపల్ ఎజెండాతో బీఆర్ఎస్ పార్టీలో మళ్లీ కుంపటి రగులుతున్నట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో వేచిచూడాల్సిందే.

## మండలంలో నేడు ఎమ్మెల్యే సబితారెడ్డి పర్యటన

**కందుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:**
బుధవారం మండల పరిధిలోని మాదాపురం, గూడూరు గ్రామాలలో ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించడంన జరుగుతుందని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు మాదాపురం గ్రామంలో 10.45 గంటలకు గూడూరు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్తానిక ప్రజాప్రతినిదులు సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## సాఫీగా మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం


మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం అందుకున్న సర్పంచ్‌లు

**మేడ్చల్, జనవరి 30. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదగ కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు ఒక్కొరరు తమ శాఖల ఎజెండాను సభకు వివరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు రోడ్డు భద్రతపై వివరించారు. కాగా చిన్నారులు మద్యానికి బానిసలై ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారని, మద్యం సేవించకుండా పోలీసులు తగు చర్యలు తీసుకుని అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జడ్పిటిసి శైలజ కోరారు. గాంధీ వర్థంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై 50 రోజుల ప్రత్యేక అవగాహన కల్పించి వైద్య సేవలు అందించనున్నామని వైద్యాధికారి తెలిపారు. చివరగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పిటికప్పుడు పరిష్కరించే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో కరంట్, నీటి సరఫరాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలని అన్నారు.

**సర్పంచ్‌లకు సన్మానం....**
మండల పరిషత్ సమావేశం అనంతరం మండల సర్పంచ్‌లను ఎంపిపి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, మెమెంటో అందజేశారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తునందున వారిని ప్రత్యేక సన్మానం చేసి అభినందించారు. ఐదు సంవత్సరాల కాలంలో వారి చేసిన సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, ఎంపిడిఓ పద్మావతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, తహసీల్దార్ శైలజ, డబిల్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజ, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఎంపిటిసి సభ్యు లు, సర్పంచ్‌లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం,వీవీ ప్యాట్ మిషన్‌లపై అవగాహన



ఈవీఎంలపై అవగహన కల్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

**కొడంగల్,జనవరి 30ప్రభాతవార్త**
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం,వీవీ ప్యాట్ మిషన్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించారు.మంగళవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,ఆర్డీఓ శ్రీనివాస్‌లు పరిశీలించారు.ఈ సందర్బంగా ఈవీఎం,వీవీ ప్యాట్ మిషన్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈవీఎం,వీవీ ప్యాట్‌లపై అవగాహన కార్యక్రమాలను ప్రారంబించిందని వారు తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ్‌కుమార్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న సర్పంచుల పదవి కాలం

**-జిల్లా వ్యాప్తంగా ముగింపు...వీడ్కోల సమావేశాలు**
**-ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి,సర్పంచులకు రావాల్సిన బకాయిలపై చర్చ**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 30 ప్రభాతవార్త :**
నేటితో ముగియనున్న గ్రామ సర్పంచ్‌ల పదవి కాలంతో బుధవారం ఆఖరి రోజు కావడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులతో పాటు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవడానికి గ్రామ పంచాయతీల్లో ముగింపు ఏర్పాట్లుకు శ్రీకారం చుట్టారు. నేడు ముగింపు రోజు కావడంతో ఆయా పార్టీల సర్పంచులు, గ్రామ పంచాయతీల సభ్యులు ఈ ముగింపు సమావేశాలకు ఆహ్వానిస్తు గ్రామ పంచాయతీల వారీగా సర్పంచులు, కార్యదర్శులు, గ్రామాల్లో ఉన్నటువంటి సభ్యులకు ఆహ్వానం పలికారు. దీంతో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి, రాజేంద్రనగర్, షాద్‌నగర్, చేవెళ్లతో పాటు శివారు ప్రాంతాల్లోని నియోజకవర్గాలలోని గ్రామ పంచాయతీల్లో ముగింపు సమావేశాలకు ఏర్పాట్లు చేసుకున్నారు.పార్టలకతీతంగా గ్రామాల్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలను సమావేశానికి ఆహ్వానిస్తున్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు తప్ప గ్రామ పంచాయతీల్లో అత్యధిక శాతం బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులే ఉన్నారు.దీంతో గత ఐదు సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ సర్పంచుల సంఖ్య జిల్లాలో గణనీయంగా పెరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరంభంలో సర్పంచులు కొంత మంది కాంగ్రెస్, బీజేపీ,తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచినప్పటికి అదికారంలో ఉన్న పార్టీలోకి వలసబాటలు పట్టారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉన్నటువంటి అనేక మంది కాంగ్రెస్,టీడీపీ,బీజేపీ పార్టీల సానుభూతితో గెలిచిన సర్పంచులు కూడా బీఆర్ఎస్ పార్టీలోకి ఒక్కొక్కరూ వెల్లిన సంగతి తెలిసిందే. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం పేరుతో స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో పనిచేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,అంజయ్యయాదవ్,కల్వకుర్తి జైపాల్ యాదవ్,ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి గెలిచిన సబితారెడ్డి, ప్రకాష్‌గౌడ్, కాలె యాదయ్యల ఆధ్వర్యంలో అనేక మంది టీడీపీ, కాంగ్రెస్, బీజేపీల సానుభూతితో గెలిచిన సర్పంచులంతా కూడా ఒక్కొక్కరు చేరడంతో రంగారెడ్డి జిల్లాలో దాదాపు 80శాతం నుంచి 90 శాతం బీఆర్ఎస్ పార్టీ వారే ఉండడంతో గ్రామాల్లో పాలన సంక్షేమం, అభివృద్ధి పనులు సాదాసీదాగా కొనసాగాయి. ఇక ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల తర్వాత తిరిగి అధికారంలోకి రావడంతో రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ ప్రతి పక్షపార్టీల అండదండలతో గెలిచిన వారంతా కూడా ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైయ్యారు. ఇలాంటి పరిస్థితుల మధ్యన సర్పంచ్‌ల పదవికాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో సర్పంచులకు, గ్రామాల అభివృద్ధికి అందించిన అభివృద్ధి ఫలాలు ఆయా పథకాల కింద అందించిన నిధులపై కూడా ముగింపు సమావేశాల్లో చర్చించుకోవడానికి సర్పంచులు, పాలకవర్గాలు సన్నద్ధమవుతున్నాయి. ఇక సర్పంచులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామాల వారీగా రావాల్సిన బకాయిలపై కూడా సర్పంచులు మునుముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

## కలెక్టరేట్‌లో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగ నివాళులు అర్పించి స్మరించుకుంటున్న డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్‌ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా అధికారులు నివాళులు అర్పించి మౌనం పాటించి స్మరించుకున్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా అధికారులు మౌనం పాటించి స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా అధికార యంత్రాంగం ఘనంగ నివాళులు అర్పించింది. జాతిపిత మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమల ఆశయాలను ముందుకు తీసుకవెళ్తామని దృడసంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటూ మౌనం పాటించారు. దీనిలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో అధికారులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను మౌనం పాటించి స్మరించుకుంటున్న జిల్లా అధికారుల దృశ్యం

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపటంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల కుట్రనే

**-కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు బిజెపి దోహదం**
**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి**
**-మాయ మాటలతోనే కాంగ్రెస్ అధికారం**
**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి**
**-శామీర్‌పేట ఉమ్మడి మండల స్థాయిలో బిఆర్ఎస్ విజయోత్సవ సభ**


మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి విజయోత్సవ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి,పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త**
రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపటంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు పన్నాయని, కాంగ్రెస్ 420హామీలు ప్రజలను మోసం చేశాయని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు బిజెపి దోహదపడిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విజయోత్సవ సభ శామీర్‌పేట ఉమ్మడి మండల స్థాయిలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం జరిగింది. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్,ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీల బిఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జిగా విచ్చేసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భవిషత్‌లో ఎలాంటి పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలని, ఫలితాలు ఎలా వచ్చాయని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి మండల స్థాయి నుంచి సమావేశాలు నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో ఈ సమావేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే గత ఎన్నికల ఫలితాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, బిఆర్ఎస్ పార్టీకి లింక్ సమన్వయం లేకనే ఎన్నికల్లో గులాబి పార్టీ విఫలం జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మోసపూర్తి వాగ్దానాలతో అధికారం చేపట్టిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు రైతుబంధు, 2లక్షల రుణమాఫీ ఎక్కడ అని విమర్శించారు. కాంగ్రెస్ పొరంబోకు మాటలు, చిల్లర రాజకీయాలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. అధికార దాహంతో ఉన్నారని, సంక్షేమ పథకాల అమలులో విఫలం అవుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ తెచ్చింది కెసిఆర్ అని, ప్రజలు ఇక ముందు కూడ బిఆర్ఎస్‌కు అండగ ఉంటారని జగదీశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. కరంటు కోతలు మొదలైనట్లు, కాంగ్రెస్‌కు ప్రభుత్వ పాలన పట్ల అవగాహన లేకుండ పోతుందని ఆయన విమర్శించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎవరు కూడ ఊహించలేదని మాయ మాటలతో అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో దుర్మార్గ పాలన, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని, బిఆర్ఎస్‌ను బొందపెడ్తామని, కెసిఆర్‌ను బొందపెడ్తామని అనటం కాదు ప్రజలే కాంగ్రెస్ పార్టీని బొందపెట్టె రోజులు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కనుమరుగు అవుతున్నాయని, ఇక తెలంగాణనే మిగులుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సత్తా ఉంటే రైతుబంధు 15వేలు ఇవ్వాలని, ఫించన్లు పెంచి ఇవ్వాలని,కల్యాణలక్ష్మి,బంగారం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు కెసిఆర్ వెంటనే ఉంటారని మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ సత్తా చాటామని మల్లారెడ్డి అన్నారు. ఇక స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ వారిని గెలిపిస్తామని, పాదయాత్ర చేసి విజయం సాధిస్తామని, ఇక మల్లన్న సినిమా చూపిస్తానని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. గ్రామాల, మున్సిపాల్టీల అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే అయిందని, ప్రజలకు అందుబాటులో ఉంటానని, సేవలు అందిస్తానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, సిహెచ్ భద్రారెడ్డి, ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, వి.హారికమురళీగౌడ్, జడ్పీటిసి ఎం.అనిత లాలయ్య, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండలాల, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, నోముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్‌సభ్యులు, ప్రజాప్రతిని ధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత పార్టీకి చెందిన శామీర్‌పేట, మూడుచింతపల్లి మండలాల్లోని సర్పం చుల,ఉపసర్పంచుల,వార్డుసభ్యుల,కోఆప్షన్ సభ్యుల ఐదేళ్ల పదవీ కాలం ఈ నెల 31తో ముగుస్తున్నందున ఎమ్మెల్యే మల్లారెడ్డి వారిని సన్మానించి అభినందించారు.

# నేటితో ముగియనున్న సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ సర్పంచుల, ఉపసర్పంచుల, వార్డుసభ్యుల, కోఆప్షన్ సభ్యుల ఐదేళ్ల పదవీకాలం (31వ తేదీ) బుధవారంతో ముగియనుంది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలల్లోని వివిధ గ్రామపంచాయతీలకు సర్పంచుల పాలకవర్గం ఐదేళ్ల పదవీకాలం బుధవారంతో ముగుస్తున్నందున సర్పంచులు అందరు కూడ సంతోషంలో ఉండటం, మరి కొందరు పదవీకాలం అయిపోతుందన్న కలతలోనూ కొందరు ఉంటున్న పరిస్థితి కనిపిస్తుంది. శామీర్‌పేట మండలంలో 10గ్రామపంచాయతీలు, మూడుచింతలపల్లి మండలంలో 13 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇక సర్పంచుల ఐదేళ్ల పదవీకాలం బుధవారంతో ముగుస్తుండటంతో ఇక గ్రామపంచాయతీలలో అధికారుల పాలనకు రంగం సిద్ధం చేసినట్లు స్పష్టం అవుతుంది. గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు కూడ మండల, జిల్లా పంచాయతీ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారుల పాలన రానున్నట్లు స్పష్టం అవుతుంది. ప్రభుత్వం కూడ గ్రామపంచాయతీ పాలక వర్గంకు ఎన్నికలు నిర్వహించటానికి పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ఆ తరువాతనే గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. అదే విధంగ రిజర్వేషన్లు మార్పులు చేయాలా వద్దా..కులగణన కూడ చేపట్ట వచ్చా అనేది గ్రామాల్లో చర్చనీయాంశంగ మారింది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో సమయం ఎక్కువగా లేనందున అధికారుల పాలన పెట్టి పార్లమెంట్ ఎన్నికల తరువాతనే గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టం అవుతుంది. ఇక గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ వేడి ఆరంభం కానుంది. గ్రూపు రాజకీయాలు కూడ ఊపందుకోనున్నాయి. గ్రామపంచాయతీల ఎన్నికల వరకు రాజకీయాలు మరింత తీవ్రం కానున్నాయని చెప్పవచ్చు.

ఏది ఏమైనా ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నామన్న ధీమాలో సర్పంచులు ఉన్నారు. రానున్న ఎన్నికల్లోనూ పోటీ చేయాలని కూడ పలువురు ధీమాలో ఉన్నట్లు చెప్పవచ్చు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం జరిగింది. మంగళవారం ఉదయం శామీర్‌పేట శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాతల సహకారంతో మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి మంగళవారం శామీర్‌పేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి అల్వాల్ ప్రాంతానికి చెందిన దంటకట్ల నిఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు దంటకట్ల సురేశ్-జయంతి దంపతులు అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి 7వేల రూపాయలు చేయూత నిచ్చారు. అదే విధంగా తూంకుంట గ్రామానికి చెందిన సోమేశ్వర్ రావు-రజిని దంపతులు స్వీట్స్ అందించి దాతగ నిలిచారు. కార్యక్రమంలో అన్నదాన దాతలతో పాటు గౌడ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సీఐగా గోవర్ధనగిరి

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా జి.గోవర్ధనగిరి భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ 8 నెలల పాటు ఇన్‌స్పెక్టర్‌గా సేవలు అందించిన ఎం.మహేందర్‌రెడ్డి సైబర్ క్రైమ్‌కు బదిలీపై వెళ్లారు. ఎల్‌బినగర్ సీసీఎస్ నుంచి గోవర్ధనగిరి బదిలీపై ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చారు. ఇక్కడ అదనపు ఇన్‌స్పెక్టర్ (డిఐ)గా పని చేసిన జి.వెంకటేశ్వర్లు బదిలీపై చైతన్యపురి ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా నూతన సీఐగా వచ్చిన గోవర్ధనగిరిని, బదిలీపై వెళ్తున్న మహేందర్‌రెడ్డిలను ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో సన్మానించి పూలమొక్క అందజేశారు. బదిలీపై వెళ్తున్న మహేందర్‌రెడ్డిని జీపులో ఊరేగిస్తూ తాడులాగుతూ పలువురు వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, మల్లేశ్, జహంగీర్, రవీందర్, కీసరగుట్ట డైరక్టర్ సుధాకర్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు జంగారెడ్డి, వెంకటేశ్వరరావు, నాయకులు హరిశంకర్, మురళీగౌడ్, మాధవరెడ్డి, కృపానిధి, రవికాంత్‌రెడ్డి, ఫయిమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పెక్టర్‌కు టిడిపి నాయకుల సన్మానం



సిఐని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.గోవర్ధనగిరిని మంగళవారం టిడిపి నాయకులు కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐని నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు కొత్త బిక్షపతిగుప్త, శిష్టా సూర్యనారాయణరావు, మద్ది రాము గౌడ్, పాటి సురేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మహాత్మాగాంధీ వర్ధంతి



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీకి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని, కమీషనర్ సాబేర్‌ఆలీ, కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని జరిపారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. చైర్‌పర్సన్ పావని యాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, సంగీత, అంజనేయులు, అనురాధ, నస్రీన్‌సుల్తానా, హేమలత, శశికళ, మల్లేశ్, జహంగీర్, పద్మారావు, నర్సింగ్‌రావు, రవీందర్, కోఆప్షన్ సభ్యురాలు అరుణ, అరుణ, ఏఇ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం: చైర్‌పర్సన్



కాలనీలో పర్యటిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీలు మంగళవారం 11వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పక్కన భూగర్భ డ్రైనేజీ లైన్ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసన వస్తుండంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈసమస్యతో కాలనీవాసులకు దోమలు, ఈగల వృద్ధి చెంది వ్యాధులు వ్యాపించే ఆస్కారముందని తెలియజేయడంతో త్వరలో నిధులు కేటాయించి డ్రైనేజీ పనులు చేపడుతామని చైర్‌పర్సన్ తెలిపారు. స్థానిక కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఏఈ నరేశ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మారుతీ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శన

ఘట్‌కేసర్ జనవరి30, ప్రభాతవార్త : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ తన ఫ్లాగ్‌షిప్ ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వంలోని పర్యాటక మంత్రిత్వ శాఖ, ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వశాఖ మద్దతు ఇస్తుంది. ఈ ప్రదర్శన అభివృద్ధి చెందుతున్న వినోదం, విశ్రాంతి, వినోద పరిశ్రమకు నిదర్శనం, మునుపటి సంవత్సరాల నుండి ఐఎఎపిఐ ఎక్స్పో యొక్క అపారమైన విజయాన్ని పెంపొందిస్తూ, ఈ ఈవెంట్ పరిశ్రమ ప్రముఖులు ఆవిష్కర్తలు, వాటాదారులను ఒకే తాటిపైకి తీసుకువస్తున్నట్లు వెల్లడించింది.

## పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మున్సిపల్ కార్మికులకు సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :**

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో పొన్నం ప్రభాకర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో పాటు అధికారులతో కలసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణానికి స్వచ్ఛత అవార్డులు రావడానికి కృషి చేసిన పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుతూ పట్టణ పరిశుభ్రతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశుధ్య రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా హుస్నాబాద్‌ను తీర్చిదిద్దుకుందామని ఇందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆయన ఇచ్చిన శాంతి, గ్రామాల అభివృద్ధి, సర్వమత సమ్మేళనాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవిందర్, పెరుక భాగ్యరెడ్డి, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, వాస సుప్రజనవీన్‌రావు, జనగామ రత్నమాల, బొజ్జ హరీష్, మిర్యాల రమేష్, బొల్లి కల్పనతో పాటు సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, పార్టీ సీనియర్ నాయకులు వెన్న రాజు, బురుగు కిష్టస్వామి, అక్కు శ్రీనివాస్, పెరుమాండ్ల నర్సాగౌడ్, బూరుగు సతీష్, ఎండి హస్సన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోతారం ఉపసర్పంచ్**

హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ మంగళవారం రోజున బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పారీలోకి వచ్చిన ఉపసర్పంచ్‌కు పొన్నం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## అర్హులందరు ఓటరు జాబితాలో ఉండాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:** ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో స్పష్టమైన తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కోరారు. మంగళవారం పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఫారం-6,7,8 ల ప్రాసెస్ ప్రక్రియను, డిస్‌పోజల్స్ తీరుతెన్నులు, ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా వెలువడుతుందన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీల సమావేశం జరుగుతుందని, అప్పటి వరకు జరిగిన సమాచారాన్ని అందిస్తున్నాం, ఏవైనా ఉన్నాయా అంటూ వారిని ఆరాతీశారు. బిఎల్‌ఓల విషయమై క్షేత్ర పరిధిలో సమస్య ఉంటే తమ దృష్టికి తిసుకోస్తే పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన వారిని డూప్లికేట్ ఓటర్ల తొలగింపు ఆయా నిబందనల మేరకు చేస్తున్నామని వారికి తెలిపారు. బిఎల్‌ఏల జాబితాను అందించాలని సూచించారు. అనంతరం ఫారం 6,7,8 లకు సంబంధించిన ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. మరణించిన ఓటర్లను తొలగించే విషయంలో జాగ్రత్తగా పూర్తి ఆధారాలు, రుజువులు సేకరించి తొలగించాలని, అదేవిధంగా ఫారం 6, ఓటర్ నమోదుకు సంబంధించి చిరునామ, అడ్రస్ ప్రూఫ్, బిఎల్ఓ రిపోర్ట్ ఆధారంగా అప్రూవ్ చేయాలని సబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావియ్యరాదని స్పష్టం చేశారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. రికార్డు గదిని కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో దేవుజా, తహసీల్దార్‌ఉ డిప్యూటీ తహసీల్దార్‌లు అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీల మేనేజర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఉప కేంద్ర భవనం ప్రారంభం

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:** మండల పరిధి చందంపేటలో నూతనంగా నిర్మించిన వైద్య ఉప కేంద్ర భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి సాయి సింధూ తెలిపారు. రూ.20లక్షల రుపాయలతో వైద్య ఉప కేంద్ర భవనాన్ని నిర్మించిందని అన్నారు. మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని, సర్పంచి శ్రీలత కోరారు. అలాగే మండలంలోని భాగీర్తిపల్లి, వెంకట్‌రావు పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించనున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మంగళవారం పటాన్‌చెరు మండలం రామేశ్వరంబండలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రామేశ్వరబండ గ్రామానికి చెందిన దనగారి చెన్నకేశవరెడ్డి(45) కుటుంబంతో అమీన్ మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొనసాగుతున్న అతను కొద్ది రోజులుగా ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఈ నెల 29న వ్యవసాయ పొలంలో పురుగులమందు తాగాడు. విషయం తెలుసుకున్న భార్య, కుటుంబసభ్యులు అతన్ని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య శారద ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి భార్య, కుమార్తె (16), చిన్న కుమార్తెలు(9) ఉన్నారు. ఫోటో రైటప్ హెచ్ 2: పరిశ్రమ ముందు అందోళన చేస్తున్న గ్రామస్థులు

## బోర్పట్ల ఏపిటోరియా పరిశ్రమంలో కార్మికుడి మృతి

### మృతదేహంతో పరిశ్రమ ఎదుట గ్రామస్థుల ధర్నా

**హత్నూర జనవరి 30, ప్రభాతవార్త:** హత్నూర మండలం బోర్పట్ల గ్రామం పరిధిలోని ఏపిటోరియా (పాత అరబిందో) వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పరిశ్రమలో పరిచేస్తున్న కార్మీకుడు విధినిర్వహణలో మృతి చెందడంతో గ్రామస్థులు మృతదేహంతో పరిశ్రమ గేటు ముందు ధర్నాచేయడంతో స్థానికంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం బోర్పట్ల గ్రామానికి చెందిన కొప్పు నర్సింలు(30) గ్రామపరిధిలోని ఏపిటోరియా పరిశ్రమలో కాంట్రాక్ట్‌లేబర్‌గా పనిచేస్తూన్నాడని అన్నారు. రోజులాగ మంగళవారం విధులకు వెళ్లిన కొప్పు నర్సింలు విధులు నిర్వహిస్తూ నీళ్ళు తాగడానికి వచ్చి అక్కడే కుప్పకూలీ పోయడాని అన్నారు. వెంటనే అతన్ని సంగారెడ్డి సమీపంలోని ప్రైవేటు అసుపత్రికి తీసుకెళ్ళగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని అన్నారు. నర్సింలు మృతదేహంతో కుటుంబీకులు, బందువులు, గ్రామస్థులు పరిశ్రమ వద్దకు చేరుకొని అందోళన నిర్వహించారు. మృతుని కుటుంభానికి, న్యాయం చేయాలని నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అవాంచనీయ ఘటనలు జరగకుండా, జిన్నారం సి.ఐ.వేణు కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నష్టపరిహారం కోసం పరిశ్రమ ప్రతినిధులు, మృతుని కుటుంబీకులు, గ్రామస్థులు మధ్యచర్చలు జరిగాయి. మృతుడు కొప్పు నర్సింలుకు భార్య ఇద్దరు కూతుళ్ళు ఉన్నారని గ్రామస్థులు తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే పరిశ్రమలో ఈనెల 16న, పచ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన హరిపాండ మేహత(33) అనే కార్మీకుడు విధులు నిర్వహిస్తూ మృతి చెందిన విషయం మరువక ముందే మరో కార్మీకుడు మృతి చెందడం స్థానికంగా చర్చనీయంశమైంది.



పరిశ్రమ ముందు అందోళన చేస్తున్న గ్రామస్థులు

## సిద్దిపేటలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

**సిద్ధిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :**

మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో**


సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌక్‌లోగల గాంధీ విగ్రహానికి అర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన జాతి పిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పుల్లూరి శివకుమార్, మర్యాల వాణి, అకుల శ్రీనివాస్, మర్యాల వీరేశం, కొర్తివాడ రామన్న, గట్టు సదానందం, కొమురవెల్లి విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీ కార్యాలయంలో...**

సిద్దిపేట సీపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి అత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పోలీసుఅధికారులు అందె శ్రీనివాసరావు, ఎస్.మల్లారెడ్డి, ధరణికుమార్, ప్రసాద్, యాదమ్మ, జమీల్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్‌లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసవాదంతో వలస దాదుల చేర నుంచి అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మాగాంధీ అన్నారు. సత్యం, అహింస అనే అదర్శాలను అయుధాలుగా చేసుకున్న మహనీయుని జీవితం సందేశం మాత్రమే కాదు అందరికీ దిక్సూచి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సతీష్‌గౌడ్, దాసరి రాజు, గయాజుద్దీన్, దాస అంజయ్య, సంపత్, రాకేష్‌రెడ్డి, నజ్జు, సాయి తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అర్యవైశ్య మహాసభ నాయకులు



సీపీకార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న సీపీ డా॥అనురాధ



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## జాతిపిత గాంధీ 76వ వర్ధంతి..నేతల నివాళి



ఘట్‌కేసర్ మండల కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాళ వేస్తున్న జడ్పీచైర్మన్, ఎంపిపి

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

అహింసామార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డితో కలిసి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సిఐ గోవర్ధనగిరి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మండల సీనియర్ సహయకులు చిలుగూరి కుమార్, మాజీ ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బద్దం కుమార్, నాయకులు సత్యానారాయణరెడ్డి, బసవరాజుగౌడ్, శివనాయక్, మధుసూధన్‌రెడ్డి, మద్ది రవి తదితరులు పాల్గొన్నారు

## ఏయూలో ఉత్సాహంగా ఇంజనీరింగ్ ఎక్స్‌పో ప్రారంభం



ఇంజనీరింగ్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ విలియం ఓక్స్, చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, సీఈఓ నీలిమ

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఎక్స్‌పో ప్రారంభమయ్యింది. తేజాస్ 2కె24 పేరుతో అబ్దుల్‌కలాలం హాలులో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను పర్ద్యూ విశ్వవిద్యాలయం ఎపిక్స్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ డీన్ ప్రొఫెసర్ విలియంఒక్స్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. తేజాస్ 2కె24లో ఇంజనీరింగ్ విద్యార్థులలో ఇన్నోవేషన్ కల్చర్ రగిలించడానికి ప్రత్యేకమైన ప్రాజెక్టు నిర్వహించబడిందని రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల తెలిపారు. 140 వినూత్న, సామాజిక ప్రభావ ప్రాజెక్టులు/ఉత్పత్తులతో ఏయూ విద్యార్థులు చేసిన వాటిని ప్రదర్శనలో ఉంచారు. ఈకార్యక్రమంలో ఏయూ చాన్సలర్ యుబి.దేశాయ్, వివిధ సంస్థల నుంచి వ్యాపార వేత్తలు సతీష్ ఆంద్రా, శాంతటౌతం, ఏయూ చైర్మన్-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఏయూ సీఈఓ నీలిమ, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓవ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈనెల 27న కాజీపేట్ నుంచి కెటిఎం బైక్ (టిఎస్08హెచ్‌ఎన్-2560) వస్తున్న హరీష్, గణేశ్‌లు ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్ రైల్వేవంతెన రాగానే రాత్రి 11:30 గంటల సమయంలో ముందుగా వెళ్తున్న లారీని అధిగమించబోయి లారీని ఢీకొట్టగా గణేశ్ తలకు తీవ్రగాయం కాగా హరీష్ కాలు విరిగిపోయింది. దీంతో ఇద్దరిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. దేవసాని గణేశ్ పరిస్థితి విషమించడంతో సోమవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 6 గంటలకు మృతి చెందాడు. కాగా తీవ్రగాయాలతో హరీష్ చికిత్స పొందుతున్నాడు. మృతుడు గణేశ్ నెరెడ్‌మెట్ వినాయకనగర్‌కు చెందినవాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## నేడు విజయేంద్ర సరస్వతి రాక

### -51పూర్ణకుంభ కలశాలతో ఊరేగింపు

**న్యాల్‌కల్, జనవరి 30, ప్రభాతవార్త:** శ్రీకంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి తొలిసారి ఈనెల 31న మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీసిద్ధివినాయక ఆలయానికి హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, అర్చకులు తెలిపారు. 31న సాయంత్రం 5 గంటలకు దేవస్థానం కమాన్ (జహీరాబాద్-బీదర్ రోడ్డు)నుంచి దేవస్థానంవరకు రథంలో వేద పండితులచే వేదఘోషములతో, 51 పూర్ణకుంభ కలశాలతో, వాద్యాలతో, నృత్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి 7గంటల నుంచి 9 గంటలవరకు జగద్గురువుల దర్శనం, ఆశీర్వచనాలు, సందేశ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు జగద్గురువుల దర్శనం, ఆశీర్వచనము జగద్గురవుల శ్రీమహాత్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వరస్వామివారి సంస్థాన పూజ నిర్వహించడం జరగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు స్వామివారి ఫలమంనరతాక్షతలు, తీర్థప్రసాద వితరణం, ఆశీర్వచనము ఉంటుందన్నారు. సమస్త భగవద్భక్తులు దర్శనం చేసుకునే అవకాశం, తీర్ధ ప్రసాదాలు అందుకునే మహాభాగ్యం ఉంటుందని, అందుకు భక్తులు సకాలంలో ఆలయానికి చేరుకుని తొలిమారు ఆలయానికి వచ్చిన జగద్గురువును దర్శించుకుని, స్వయంభూ సిద్దివినాయకుడిని పూజించుకుని పునీతలు కావాలని ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు.

### నిబద్ధతతో వృద్ధిని సాధించడమే లక్ష్యం

శామిర్‌పేట జనవరి31, ప్రభాతవార్త : తమ సంస్థ గ్రేట్ ప్లేస్ టు వర్క్‌గా దృవీకరించబడిందని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ప్రకటించింది. ఈ దృవీకరణ నిజంగా సానుకూల, విశ్వసనీయమైన కార్యాలయాన్ని వృద్ధి చయడంలో కంపెనీ యొక్క తిరుగులేని నిబద్ధతను చాటిచెబుతోంది. ది గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ అనేది తమ ఉద్యోగుల కోసం అత్యుత్తమగా రాణిస్తున్న సంస్థలకు లభించే ప్రతిష్టాత్మకమైన గుర్తింపుని వెల్లడిచింది.

## మంత్రి సీతక్కను కలిసిన అనిల్‌రెడ్డి

**వర్గల్, జనవరి 30 (ప్రభాతవార్త):** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను యువజన కాంగ్రెస్ నాయకుడు అనిల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి కలువడం జరిగిందన్నారు

## గ్రామపంచాయతీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం

### -ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామంలో పంచాయతీ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు, జనవరి 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యతను ఇస్తుందని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్రింద మంజూరీ అయిన రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సర్పంచ్ గండప్ప కృషి అభినందనీయం



సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**కొడంగల్, జనవరి 30 ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధికి సర్పంచ్ బైరం గుండప్ప చేసిన కృషి అభినందనీయమని గ్రామ పెద్దలు అన్నారు. మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవి కాలం బుధవారంతో ముగియనుండడంతో గ్రామస్థులు మంగళవారం సర్పంచ్ గుండప్పతోపాటు వార్డు సభ్యులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతు సర్పంచ్ అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పరిచారని పేర్కొన్నారు. గ్రామంలో సర్పంచ్ సన్మాన కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో గ్రామస్థులు న్యాయవాది బి.వెంకటయ్య, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న మండల విద్యాధికారి కె.శంకర్

**షాబాద్, జనవరి 30, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలో అమన్‌గల్ గురుకుల పాఠశాలలో మండల విద్యాధికారి కె.శంకర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు లక్ష్యంతో చదవాలని సూచించారు. చదవుతో జ్ఞానం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎన్‌వోలు సర్దార్ నగర్ ప్రభుత్వ పాఠశాల డి.లక్ష్మణ్, షాబాద్ బాలుర పాఠశాల గోవింద్, షాబాద్ బాలికల పాఠశాల కె.వసంతయామిని, హైతాబాద్ పాఠశాల వసంత, పోతుగల్ ప్రభుత్వ పాఠశాల రాజ్‌పాల్‌సింగ్, మన్మరి పాఠశాల బాసప్ప, రేగడిదోస్వాడ పాఠశాల కె.అంజయ్య, కేజీబీవీ షాబాద్ కె.కృష్ణకుమారి, పీఆర్టీయూ అధ్యక్షులు కె.సుదర్శిని, పీఆర్టీయూ సెక్రటరీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## చట్టానికి అందరూ సమానం : ఎస్‌ఐ.రవిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రవిగౌడ్.

**దోమ. జనవరి 30 ప్రభాతవార్త.** బారత రాజ్యాంగంలోని ఉన్న చట్టాలకు అందరు సమానమే అని దోమ ఎస్‌ఐరవిగౌడ్ అన్నారు. మంగళవారం సివిల్‌డే సందర్బముగ మండల పరిదిలోని అయినాపూర్ గ్రామములో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి, బాల్యవివాహాలు చేయడం నేరమని అట్టి వాటిని ప్రోత్సహించిన వారు శిక్షర్హులవుతారనితెలిపారు. విటిపై ఆయా గ్రామల ప్రజలు అవగాహన కల్పించుకోవాలని సూచించారు. వాహనదారులు ప్రయాణం చేసె సమయంలో తప్పని సరిగా హెల్మెట్ దరించాలని అన్నారు. ద్విచక్రవాహనంలో ముగ్గురు ప్రయాణం చేయరాదని, మద్యంతాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రిల చుట్టు తిరుగుతూ మరణం సంబవించి కుటుంబాలు వీదిన పడుతాయని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ చారి, డిప్యూటి తహసీల్‌దార్ నర్సిము లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్, హస్టల్‌వార్డన్ దశరథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM- XI ADDITIONAL METROPOLITAN SESSION JUDGE RANGA REDDY DISTRICT :: AT :: L.B. NAGAR**
**O.S. NO. 13 OF 2017**

**BETWEEN:**
Motiram and Others ...**Plaintiffs**
**AND**
Seviya and others ...**Defendants**

**TO,**
**SEVIYA S/O LATE PUTIYA,** Aged about 74 years, Occ: Agriculture, R/O. Dasarlapally Village, Kandukur Mandal, Ranga Reddy District.
**NARSING S/O LATE HEMLA,** Aged about 42 years, Occ: Agriculture, R/O Dasarlapally village, Kandukur Mandal, Ranga Reddy District.

**NOTICE**

Whereas the above named Plaintiffs have filed the above suit against you (Seviya and Narsing) under Section 26 and Order VII Rule 1 C.P.C. vide O.S.No. 13 /2017 on the file of Hon'ble XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-XI ADDITIONAL METROPOLITAN SESSION JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR, which stands posted on 12th day of February 2024 for your appearance and you are required to appear before the above said Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate duly instructed, failing which the matter will be decided in your absence.

**// BY ORDER OF THE HONOURABLE COURT //**

Sd/- **G.HARINATH**
ADVOCATE
H.No: 17-1-380/47/A,
DAMODHARAM SANJEEVAIAH NAGAR
SANTOSH NAGAR, HYDERABAD-500059
**CELL : 9700970106, 9676869001.**


# జాతిపిత ఆశయాలు అనుసరణీయం



ఆమనగల్లులో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, విగ్రహ నిర్మాణదాత రాంమోహన్,



ఆదిభట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీజీ నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**ఆమనగల్లు, జనవరి30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీచౌక్‌లోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రహ నిర్మాణ దాత, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బాల్‌రాం నాయక్ తోపాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హాజరైనారు. వర్ధంతి సంధర్బంగా గాంధీ విగ్రహ పార్కును పూలమాలతో అలంకరించారు. ఈమేరకు ఆయన దేశానికీ మహాత్ముడు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు కండె పాండురంగయ్య, మెండెం చంద్రశేఖర్, పాపిశెట్టి రాము, నటరాజ్ యాదయ్యగుప్త, మంచుకొండ విష్ణు, కండె సాయి, సామల వెంకటేశ్, బికుమాండ్ల నర్సింహ్మగుప్త, బికుమాండ్ల సుధాకర్, కర్నాటి సురేష్, శ్రీనుగుప్త, మంచుకొండ రాజు, మల్లేశ్‌గుప్త, గుర్రం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

**ఆదిభట్ల మున్సిపాలిటీలో**

**ఆదిభట్ల జనవరి30, ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు భారతీ, ఉపాధ్యాయులతో కలిసి గాంధీజి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన: జడ్పీచైర్మన్



చౌదరిగూడలో పాఠశాల అదనపు గదిని ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ రమాదేవి

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:** సర్కార్ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతికి ఆయన ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. సీఎఫ్‌సీ/ ఎస్‌ఎఫ్‌సీ, గ్రామపంచాయతీ నిధులు రూ.11.78 లక్షలతో నిర్మించిన తరగతిగదిని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, అభివద్దికి దాతలు సహకరించి ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, సర్పంచ్ బైరు రమాదేవి, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, మండల ఏఇ పల్లా వెంకట్‌రెడ్డి, వార్డుసభ్యులు పసులాది నవ్య, మంచాల సుధాకర్, బండ్లగూడెం వాణీ, మంద స్వామిదాస్, బిలకంటి స్వాతి, రడమల్ల బోజిరెడ్డి, బైరు లక్ష్మణ్‌గౌడ్, కోఆప్షన్‌సభ్యులు అల్వాల వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, మాజీ వార్డుసభ్యులు బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అ ంజనేయులుగౌడ్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డి, పాలడుగు సందీప్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కేశపావుల వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా తుర్కపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేశా

### -సర్పంచ్ కవితవేణుగోపాల్‌రెడ్డి

### -ఐదేళ్లలో సుమారు 6కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు



తుర్కపల్లి గ్రామపంచాయతీలో ఐదేళ్ల పదవీకాలం పూర్తితో సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు, వార్డుసభ్యుల, కోఆప్షన్‌సభ్యులకు సన్మానాలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త**

రాజకీయ పార్టీలకు అతీతంగ తుర్కపల్లి గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో అభివృద్ధి చేశానని, ఐదేళ్లలో సుమారు 6కోట్ల రూపాయలు ప్రభుత్వ, ఇతర నిధులతో గ్రామాభివృద్ధి చేశామని తుర్కపల్లి గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డిని, ఉపసర్పంచు యూసుఫ్‌బాబను, వార్డుసభ్యులను, కోఆప్షన్ సభ్యులకు ఐదేళ్ల పదవీకాల పూర్తి సందర్భంగ సన్మాన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి గ్రామాభివృద్ధికి సహకరించిన ఉపసర్పంచు యూసుఫ్‌బాబను, వార్డుసభ్యులను, కోఆప్షన్ సభ్యులను, గ్రామపంచాయతీ సిబ్బందిని ఆమె సన్మానించారు. ఈ సందర్భంగ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామంలో కనీస సౌకర్యాలు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ఆలయాలు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టటం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గంతో పాటు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అందరు కూడ సహకరించారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపిగా పనిచేసిన ప్రస్తుత సిఎం ఎ.రేవంత్‌రెడ్డిలు పూర్తి స్థాయిలో అభివృద్ధికి చేయూత నిచ్చారని వారికి ఆమె దన్యవాదాలు తెలిపారు. మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులకు, అధికారులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, గ్రామ పరిశుభ్రతకు దోహదపడిన పంచాయతీ వర్కర్స్‌కు కూడ అందరికి దన్యవాదాలు తెలుపుతున్నట్లు సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారంతో తమ ఐదేళ్ల పదవీకాలం పూర్తి అవుతున్నందున ఇక ముందు కూడ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామపంచాయతీకి సహకారం ఉంటుందని ఆమె అన్నారు. పార్టీలకు అతీతంగ గ్రామాభివృద్ధికి కృషి చేశానని ఆమె అన్నారు. శివాలయ, ఇతర ఆలయాల అభివృద్ధికి పూర్తిగ గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అన్ని పార్టీల నాయకులు సహకరించారని అందరికి దన్యవాదాలు తెలుపుతున్నట్లు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, పలువురు వార్డుసభ్యులు, సిబ్బంది వెంకటేశ, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, నాయకులు ఆర్.మహేందర్, పలువురు నాయకులు, పాల్గొన్నారు.


## అవుశాపూర్‌లో ఘనంగా గాంధీ వర్ధంతి



అవుశాపూర్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 30, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గల గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంస్య విగ్రహానికి సర్పంచ్ వై. కావేరితో పాటు ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ శాంతి అనే ఆయుధం ద్వారా దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన గొప్ప వ్యక్తియని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ వై. కావేరి, నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, సాయిలు, గడీల వెంకటేష్, గుమ్మడి ప్రవీణ్, చిలుకమారి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్



శామీర్‌పేట మండలంలో దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఐటియు నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త**

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించటానికి, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటించటానికి ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయ ప్రదం చేయటానికి జిల్లా, మండల నాయకులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్‌ను సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. దేశవ్యాప్త సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మికులకు సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్, మండల ఇన్‌చార్జి ఎం.కిష్టప్ప, బి.నర్సింహ్మా, సంగప్ప పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : ఎంపీడీఓ పాండు



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ అనిత

**కొడంగల్, జనవరి 30 ప్రభాతవార్త**

పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ పాండు, ఏఎస్సై బాల్‌కిషన్‌లు అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సర్పంచ్ టి.అనిత ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చట్టానికి అందరు సమానమేనని, ప్రతి పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పెక్టర్ గోవర్ధనగిరికి కాంగ్రెస్ నేతల సన్మానం

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన గోవర్ధనగిరిని మంగళవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిశారు. సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డితో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పీఎస్‌లో సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, కోశాధికారి పి.శశిధరన్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఫారూఖ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మొత్కుపల్లి శ్రీనివాస్, జిల్లా మైనారిటీ నాయకులు ఎంఎం.రహమాన్, నాయకులు కట్కూరి నర్సింగ్‌రావు, మల్లేశ్‌యాదవ్, ఆశ్రఫ్, కడుపొల్ల రాజు, సునీల్ ఉన్నారు.



సీఐ గోవర్ధనగిరిని సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు

## నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేత




**యాచారం జనవరి30, ప్రభాతవార్త :** యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామంలో 2022 జూన్9న హైనాల దాడిలో 80 గొర్రెలపైన నష్టపోయిన బాధిత రైతులకు నష్టపరిహారంగా అడవుల పెంపకం నిధుల ద్వారా 7లక్షల 70 చెక్కును ఫారెస్ట్ అధికారులు సర్పంచ్‌తో కలిసి చెక్కును అందజేశారు. 2022లో జరిగిన ఈ విషాద సంఘటన గురించి నందివనపర్తి సర్పంచ్ ఉదయ శ్రీ అప్పట్లో ఉన్న స్థానిక ఫారెస్ట్ అధికారుల ఎఫ్ఎస్ఓ విజయ భాస్కర్ రెడ్డి, ఎఫ్‌బిఓ వినోద్, సిఐ లింగయ్య, వెటర్నరీ కిరణ్ కుమార్, సర్పంచ్ రమేష్‌కి సమచారం ఇచ్చారు. దీంతో ఎంక్వయిరీ చేసి నష్టపరిహారం డాక్టర్ కిరణ్ అంచనా మేరకు ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వివరణ కోసం ఎఫ్ఎస్ఓ విజయ భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, సర్పంచ్ రమేష్‌లకు తెలపడంతో జెడి వద్దకు బాధిత రైతులను తీసుకెళ్లి వివరణ ఇచ్చారు. మరలా అరణ్య భవన్ డిఎఫ్ఓకు రిపోర్ట్‌ను సర్పంచ్ ఉదయ శ్రీ, రమేష్ బాధిత రైతులతో కలిసి అందజేయగా మంగళవారం మంజూరైన నష్టపరిహార చెక్కుల బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...అటవీ జంతువులు ఏమైనా నష్టం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని కానీ అటవీ ప్రాంతాలకు ఇబ్బంది పెట్టకూదని ఫారెస్ట్ అధికారులు సూచించారు.

## ఫిబ్రవరి 16న నిర్వహించే బంధును విజయవంతం చేయాలి



కరపత్రాలను అందజేస్తున్న అంజయ్య

**యాచారం జనవరి29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 గ్రామీణ బందు విజయవంతం చేయాలని వ్యకాస నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని భర్ల శివయ్య నగర్, మొగుళ్ల వంపు గ్రామాలలో ఉపాధి కూలీలకు కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిజెపి నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులు ఐన అంబానీ ఆదానీలకు అప్పచెప్పడం కోసం ప్రయత్నం చేస్తుందని దీంతో రైతులను వారిపొలంలో కూలీలుగా మార్చే పద్ధతి తెచ్చి వారిని బిచ్చ గాల్లుగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటాన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయకుండా విస్మరిస్తూ ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడం కోసం మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తుందని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బందును జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎడబ్ల్యుయు జిల్లా నాయకులు జంగయ్య, సత్తయ్య, శ్రీశైలం, పెద్ద శ్రీశైలం, మంజుల శంకర్, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణలో రాజకీయ పార్టీల సహకారం ఉండాలి : సిఐ మక్బూల్‌జాని



కందుకూరు మండలానికి కొత్తగా వచ్చిన సిఐ మక్బూల్‌జానిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**కందుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:** కందుకూరు సిఐ గా పదవీ బాద్యతలు తీసుకున్న యండి మక్బూల్ జాని ని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుబాకాంక్షలు తెలిపారు. మండల కాగ్రెస్ కోఆర్డినేటర్ అప్జల్‌బేగ్, పార్టి సీనియర్ నాయకులు కొర్పొలు రాణాప్రతాప్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డిల అద్వర్యంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెల్లి శాలువాతో సన్మానించి శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సిఐ మక్బూల్ జాని మాట్లాడుతు శాంతి బద్రతల పరిరక్షణలో రాజకీయ పార్టీలు సహకరించాలన్నా రు. గ్రామాలలో శాతియుత వాతావరణం ద్వారానే అభివృద్ధి సాద్యమవుతుందని అపరిస్తితులు ఉండాలంటే ప్రతి పౌరుడి సహయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఅప్షన్ సభ్యులు సులేమాన్, నాయకులు అంజిరెడ్డి, వెంకటేష్, పాండురంగారెడ్డి, బాబు, సురేందర్, ఖాజా మోయినుద్దీన్, లక్ష్మన్, వెంటేష్, కృష్ణ, గణేష్, సాయిలు, దేవేందర్‌రెడ్డి, కుమార్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీశైలం, రాఘవేందర్, జగదీష్, ప్రభు, నవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్



గుత్తి మల్లేష్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్

**చేవెళ్ల, జనవరి 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీని వీడి స్వంతగూటికి(కాంగ్రెస్) యువ నాయకులు గుత్తి మల్లేష్ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తి మల్లేష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, యువ నాయకులు బండారి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:** విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల కారణంగా బుధవారం పలు గ్రామాలు, కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఇ ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగాపూర్ 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. అన్నోజీగూడ రాజీవ్‌గృహకల్పకాలనీ, ఆర్‌ఎన్‌ఆర్ హైట్స్, మయూరి దవలపర్స్, సాయినగర్, ఫకీర్‌టెక్యా, ఎమరాల్డ్‌హైట్స్, సూర్యనగర్, మోడీ బిల్డర్స్, ఎల్‌ఐజీకాలనీ, శ్రీలక్ష్మీనర్సింహ్మ స్వామికాలనీ, అన్నోజీగూడ, సింగాపూర్ పేజ్-1, 2 అన్ని బ్లాకులు, పిఎన్ఆర్ ఎన్‌క్లేవ్, జైపురికాలనీలకు కరెంటు ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఇ ప్రదీప్‌కుమార్ కోరారు.

## క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే



అంకుశాపూర్ టీ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు ట్రోఫీ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త:** గేలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో 7 వ స్పోర్ట్స్ మీట్ ముగింపు సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రా రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. పావని, స్థానిక ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, జిల్లా నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సిఐ మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలి

**- కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు నారాయన్‌రెడ్డి**



సిఐ అశోక్ కుమార్‌ను సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, జనవరి 30, ప్రబాతవార్త:** ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తు సిఐ అశోక్‌కుమార్ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల తాండూరు రూరల్ సిఐగా పదవి భాధ్యతలు చేపట్టిన సిఐ అశోక్‌కుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఒదర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ తాము కూడా సమాజసేవకు పాటుపడుతు పోలీసులకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, సీనియర్ నాయకులు కోహీర్ రవిశంకర్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**-మండల ఆర్ఐ రాజురెడ్డి**



మాట్లాడుతున్న ఆర్ఐ రాజురెడ్డి

**పెద్దేముల్, జనవరి 30, ప్రభాతవార్త:** పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మండల ఆర్ఐ రాజురెడ్డి అన్నారు. మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండలంలోని బండపల్లి గ్రామంలో పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషిచేయాలని అన్నారు. పౌర హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను ఉద్దేశించినవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-ప్రభుత్వం విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి**

**-యూటీఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్**



ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు.

**బొంరాస్‌పేట్,జనవరి30,ప్రభాతవార్త ః** తెలంగాణ ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్(యూటీఎఫ్) అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉన్నోసంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సంబంధించిన పదోన్నతులు,బదిలీలు లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురౌతున్నారని ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ విడుదల చేసి బదిలీలను చేపట్టాలన్నారు.విద్యారంగంలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో మౌళికవసతులకు సంబంధించిన సమస్యల పట్ల ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు.విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లేష్ అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండల నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు.ఈఎన్నికల్లో మండల అధ్యక్షులుగా గౌరారం గోపాల్,ప్రధానకార్యదర్శిగా నరేందర్‌గౌడ్,కోశాధికారిగా నాగజ్యోతి,ఉపాధ్యాక్షులుగా ఎండి అలీమొద్దీన్,లక్ష్మి,సోషల్‌మీడియా ఇంచార్జ్‌గా రవికుమార్, సంస్కృతిక కార్యదర్శిగా ఎండి రహీం,కార్యదర్శులుగా గుంజ వెంకటయ్య,ఆనంద్‌రావు,అలీవేలు,కేశవులు,సల్మా,సీమ పర్వీన్ తోపాటు పది మంది కార్యనిర్వహక సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేవీరాడార్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వమే జీఓ జారీ చేసింది

**-కనీస పరిజ్ఞానం లేకుండా మంత్రి ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరం**

**-నేవీ రాడార్‌ను ఆపకుంటే ప్రజలతో కలిసి ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తాం**

**-మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి హెచ్చరిక**



పూడూరు మండలం మన్నెగూడ అతిధిగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి.తదితరులు

**పూడూరు, జనవరి 30, ప్రభాతవార్త :** ప్రజలు,పశుపక్షాదులకు హానీచేసే నేవిరాడార్ ఏర్పాటుకోసం గత కాంగ్రెస్ ప్రభుత్వమే జీఓనుజారీచేసి బిఆర్ఎస్ ప్రభుత్వంపై నెట్టడం ఎంతవరకు సమంజసమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ప్రశ్నించారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జడ్పీ అతిధిగృమంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోఉన్న సమయంలోనే 2009 సంవత్సరంలో పూడూరు మండలం ధామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్‌ను ఏర్పాటు చేయాలని జిఓను జారీచేసింది నిజంకాదా?అని ప్రశ్నించారు.ధామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్‌కు కేటాయించిన 2900 ఎకరాల భూముల్లో నేవీ రాడార్ నిర్మాణంకోసం 2011 సంవత్సరంలో గ్రామసభను నిర్వహించారని,2014లో ఫస్ట్‌ఫేజ్ అనుమతులు ఇచ్చారని.2017 సంవత్సరంలో నాటి సిఎం కెసిఆర్ పెండింగ్‌లో ఉంచారని వివరించారు.ఆ సమయంతో తాము అధికారంలో కూడా లేమని,రాష్ట్రమంత్రి కొండా సురేఖ,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిలు కనీస పరిజ్ఞానం లేకుండా ఇతరులపై నెట్టడం సరైన పద్దతికాదన్నారు.ధామగుండంలోని 2900 ఎకరాల విస్తీర్ణంలో 12వేల పైచిలుకు వివిధ రకాల చెట్లతోపాటు 157 రకాల పశుపక్షాదులు జీవిస్తున్నాయని,ఈ ప్రాంతంనుండే రాష్ట్రరాజధాని హైద్రాబాద్‌కు మూసీ,ఈసీ నదులద్వారా త్రాగు నీరు వెళుతుందని,ఇక్కడ నేవీ రాడార్‌ను ఏర్పాటు చేస్తే రేడియేషన్‌ద్వారా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు తగ్గే అవకావం ఉందన్న శాస్త్రవేత్తల సూచనల మేరకు గత సిఎం పెండింగ్‌లో పెట్టారని తెలిపారు.ధామగుండం అడవి మధ్యలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంతోపాటు గుడి భూములుకూడా ఉన్నందున వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని తెలిపారు. నేవీరాడార్ ఏర్పాటుకు తాము సమ్మతమే కాని,జనజీవనం లేని మరోచోట నిర్మించుకోవాలని సూచించారు.ఇక్కడ ఈ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడంవల్ల ఉద్యోగాలు వస్తాయని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్‌నాయకులు ఎలాంటి ఉద్యోగాలు వస్తాయో చెప్పాలని,ఈప్రాంత ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించకుండా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఇబ్బడిముబ్బడిగా అనుమతులను ఇచ్చి నేవీ రాడార్‌ను ఏర్పాటు చేయడం తగదన్నారు.ఈ విషయంపై కోర్టుకుకూడా వెళ్లామని,ప్రజలకు హానీచేసే నేవీరాడార్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలించి రద్దు చేయించాలని,లేనిపక్షంలో ప్రజా ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం,ధామగుండం అటవీ పరిరక్షణ సమితీ నాయకులు దేవనోనిగూడెం వెంకటయ్య,టి రాజేందర్,రామన్న మాదిగ, సత్యానందస్వామి,మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు,సాయిలు, శ్రీనివాస్‌గుప్త, దయానంద్‌గౌడ్,జాహెద్,ఆయూబ్,అన్వర్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజారంజక పాలనను జీర్ణించుకోలేని బీఆర్ఎస్

**-టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్**



విలేకరులతో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, జనవరి30, ప్రభాతవార్త:** పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిగా నష్టపోయిందని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. చేసిన తప్పులను సమర్థించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రజారంజక పాలనపై రోజుకు తీరొక్క రీతిన విమర్శలు చేస్తూ అధికారం కోల్పోయిన ఆక్రోషాన్ని మాజీ మంత్రి కేటీఆర్ ప్రదర్శిస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై తెలంగాణ ప్రజలలో పూర్తి విశ్వాసం నెలకొన్నదన్నారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన నష్ట నివారణకు ప్రక్షాళన చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకు శాఖల వారీగా సమీక్షలు జరుపుతూ వాటిని సరిదిద్దుతున్నాడన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కేబినేట్ మంత్రివర్గం సమర్థవంతంగా పనిచేస్తున్నదని, గత ప్రభుత్వ నియంతృత్వ పాలనకు విరుద్ధంగా నేడు కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రులందరికీ స్వేచ్ఛయుత వాతావరణం కల్పించడంతో వారు ప్రజారంజక పాలనను అందిస్తున్నారని కొనియాడారు. అధికారం కోల్పోయిన బాధలో మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, మాజీ మంత్రి తీరును తెలంగాణ ప్రజలు నిశ్శింతగా గమనిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్రానికి 40వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పాలనపై అనుభవం లేదని విమర్శిస్తున్న మాజీమంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు సరైన సమాధానం ఇచ్చామన్నారు. గత ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్పిన వారి బుద్దులు మాత్రం మారడంలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని ప్రభుత్వశాఖలు నిర్వీర్యమయ్యాయని, ఏశాఖ సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. అడ్డుగోలు నిధులు వ్యయం చేసినా రాష్ట్రంలో సరైన ప్రగతి సాధించలేకపోయిందని, అసమర్థ పాలనతో బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. అవినీతి అక్రమాలు, భూకబ్జాలు, దోపిడి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందేమి లేదని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుకు శ్రీకారం చుట్టిందని, ఇప్పటికే మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పెంపు వంటి రెండు పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల స్కీంను సమర్థవంతంగా అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాట నర్సింహ్మా, వెంకటేశ్వర్లుగౌడ్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, వస్పుల మానయ్య, హలీమ్, జగన్, కృష్ణ, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, నాజర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా...

**- తాజా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



పార్టీనాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**కొందుర్గు, జనవరి 30, (ప్రభాతవార్త) :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరికీ అందుబాటులో ఉండి కృషి చేస్తానని తాజా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మండల వైస్ ఎంపీ రాజేష్ పటేల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిలతో కలిసి మండల పరిధిలోని పాత ఆగిర్యాల్, కొత్త ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, వెంకిర్యాల, తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కపల్లి, గంగన్నగూడెం, చెక్కలోనిగూడెం కొందుర్గు గ్రామాలలో పర్యాటించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహాజమని ఎవ్వరూ అధైర్యాపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చి ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటం చేస్తు ఎప్పుడు ప్రజల్లో ఉండాలని ఆయన సూచించాఉ. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్‌కలాస్, గోవింద్, మాణయ్య, లింగంగౌడ్, మాసిరెడ్డి , సత్యనారాయణ, మహేష్, గూడెం భీమయ్య, మన్నె నారాయణ, గండేటి నర్సిములు, విజయ్‌కుమార్, కుమ్మరి బాల్‌రాజు, వడ్డె కృష్ణయ్య, ప్రేమ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, కుమ్మరి పవన్‌కుమార్, సర్పంచులు శ్రీధర్‌రెడినడ, గూడెం పుష్ప, జంగం సంధ్య, కుమ్మరి బాల్‌రాజ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్**



ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం అందజేస్తున్న పిడిఎస్‌యూ నాయకులు.

**చేవెళ్ల, జనవరి 30 ప్రభాతవార్త :** పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోసం వసతి పొందుతున్న సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేష్ అన్నారు. మంగళవారం హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సిబాలుర ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఒక బోరు వేయాలని, అదేవిధంగా బీసీ బాలుర వసతి గృహంలో కూడా అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వసతి గృహం చుట్టూ ప్రహరిగోడ నిర్మించి నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. సంక్షేమ హాస్టలోని విద్యార్థుల సమస్యలను పరిస్కరించకపోతే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అశోక్, మల్లేష్, సురేష్, మండల అధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి అశోక్, నాయకులు శిమకుమార్, శ్రీశైలం, నిఖిల్, సాయి కుమార్, అజయ్‌కుమార్, సుజ్ఞానం,మహేష్ తదితరులున్నారు.

## ప్రతి పౌరుడికి హక్కులపై అవగాహన ఉండాలి : ఎస్సై శ్రీశైలం



**చౌడాపూర్ జనవరి30,ప్రభాతవార్త :** రాజ్యాంగం అందించిన చట్టాల గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలని తమ హక్కులపై అవగాహన ఉండాలని ఎస్సై శ్రీశైలం తెలిపారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్ర చౌడపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఎస్సై శ్రీశైలం మాట్లాడుతూ... ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని,సమాజంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ ,చట్ట వ్యతిరేకమైన బాల్య వివాహాలు ,బాలకార్మికులు,అంటరాని తనం,కుల వివక్ష,పోలీసు సేవలు,రెవెన్యూ సేవలు ,పౌరుడి ప్రాథమిక హక్కుల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రభులు,సర్పంచ్ రంగారెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,ఆర్ఐ లింగప్ప,వార్డెన్ వెంకటయ్య,వివిధ శాఖల అధికారులు ,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ఆదర్శ మూర్తికి ఆత్మీయ వీడ్కోలు



వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ నారాయణ అమిత్

**ధారూర్,జనవరి 30, ప్రభాతవార్త;** ధారూర్ మండలంలోని 45 రోజులు ఎంపీడీఓగా విధులు నిర్వహించిన అసిస్టెంట్ కలెక్టర్ నారాయణ అమిత్ మలెంపటి శిక్షణ పూర్తి కావడంతో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అధికారులు మాట్లాడుతూ..ఎంపీడీఓగా మండలానికి రావడం అదృష్టామని,ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ. మండలంలో పనిచేసిన సందర్భంలో నాకు సహకరించిన మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ,నే ఎక్కడికి వెళ్ళినా మీకు నా సహకారం ఉంటుందని అయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భువనేశ్వర్, డిప్యూటి తహశీల్దార్ విజయ్ నాయక్, ఎంపీడీఓ చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గోవు గోవిందుడు గీతలను రక్షించుకోవాలి

**-యాత్ర నిర్వాహకులు యోగేష్ ప్రభు**



మాట్లాడుతున్న యాత్ర నిర్వాహకులు యోగేష్ ప్రభు.

**చేవెళ్ల, జనవరి 30 ప్రభాతవార్త :** గోవు గోవిందుడు గీతలను రక్షించుకోవాలని, ఏ నామంతో కొలిచిన భగవంతుడు ఒక్కడే అని యాత్ర నిర్వాహకులు యోగేష్ ప్రభు అన్నారు. లక్షసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి పాదయాత్రలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో విద్యార్థులనుద్దేశించి యాత్ర నిర్వాహకులు యోగేష్ ప్రభు మాట్లాడుతూ...గోవు గోవిందుడు గీతలను రక్షించుకోవాలని, ఏ నామంతో కొలిచిన భగవంతుడు ఒక్కడేనని చెప్పారు. తల్లి, తండ్రి, గురువు వీరిని మనము పూజించి ఆచరించాలన్నారు. వీరిని మనము ఎప్పుడు మర్చిపోకూడదని వివరించారు. అలాగే పెద్ద పూజారి గట్టు రంగనాధచార్యులు విద్యార్థులకు మంగళ శాసనాలు చేశారు. అదేవిధంగా అయ్యప్ప దేవాలయం యందు(నక్షత్రవనం) 27 ఔషధగుణాలు కలిగిన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి,లక్షసాధన ఫౌండేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, తిరుపతిరెడ్డి, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ ప్రారంభించిన ఎంపీపీ విజయలక్ష్మి



గ్రామ పంచాయతీని ప్రారంభిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి,

**ధారూర్ జనవరి 30, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మైలారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి హన్మంతురెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటుతో పాలన ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విజయ నాయక్, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, ఎంపీడీఓ చెన్నారెడ్డి,వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హ మ్మంతురెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి, సర్పంచ్ బబ్యా నాయక్, ఉప సర్పంచ్ వెంకటయ్య, ఎంసీటీసీ రవి ,నాయకులు యు ఎస్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో గాంధి వర్ధంతి వేడుకలలో పాల్గొన్న నాయకులు



మహత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గోన్న టీవివి నాయకులు.



మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు,తదితరులు

# జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలను కొనసాగించాలి

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహత్మ గాంధి ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు, న్యాయవాది ఎన్.ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం మహత్మగాంధి వర్ధంతి సందర్బంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని గాంధి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు డివై.నర్సిములు మాట్లాడుతూ శాంతి, అహింస మార్గములో దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహత్మగాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కన్వీనర్ యండి, రియాజ్, మాజీ సర్పంచ్‌లు కిషన్‌రావు, ఎర్రబాలప్ప, మాజీ యంపిటిసి విద్యాసాగర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాలక్రిష్ణ, వార్డు సభ్యులు ఫయాజ్, పెంద్యాల వెంకటేశం, గోపాల్, పెంటప్ప, రవిందర్, రాజు, అంజి, షబ్బీర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో..**

**బొంరాస్‌పేట్,జనవరి30,ప్రభాతవార్త ః** మహత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ..మహత్మాగాంధీ జీవితం సబ్బండ బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక కార్యదర్శి,తపస్ మండల అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్,యూటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి గౌరారం గోపాల్,పిఆర్‌టీయూ ప్రధానకార్యదర్శి నరేందర్,లక్ష్మి, శ్రీప్రియ,అనురాధ,కాశీపతి,విజయ,ఎంఆర్‌సి సిబ్బంది సోమ్లు, గౌస్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**చౌడపూర్ మండలంలో**

**చౌడపూర్ జనవరి30,ప్రభాతవార్త :** నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావదిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ....సత్యం ,అహింసలనే ఆయుధాలుగా చేసుకున్న మహనీయుడు గాంధీజిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి, నాయకులు సలీం,చిన్నయ్య,రమేష్,గోపాల్ నర్సింలు, వెంకటేష్,పాండు,గౌరీ శంకర్,బ్రహ్మం,రాజు,మల్లేష్, బుచ్చయ్య, మణికంఠ,శ్రీను,రాము,తదితరులు పాల్గొన్నారు.